APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com



సింధూర్ పుట్టేసింది!

2 లో..




ఉగ్రవాదాన్ని ఎగదోస్తే.. మీకు నూకలు చెల్లినట్లే

2 లో..

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 09 - 05- 2025 | సంపుటి : 15 | సంచిక : 277 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి

## ఆపరేషన్ సిందూర్ ఆరంభం మాత్రమే

- ఇది కొనసాగుతుందని ప్రకటించిన కేంద్రం
- అఖిలపక్ష భేటీలో వెల్లడించిన రాజ్‌నాథ్
- దేశ రక్షణలో రాజీపడబోమని ఉద్ఘాటన
- సంపూర్ణ మద్దతు ప్రకటించిన విపక్షాలు



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
ఆపరేషన్ సిందూర్‌లో వంద మందికి పైగా ఉగ్రవాదులు మరణించారని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. గురువారం ఉదయం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆపరేషన్ సిందూర్ విజయం, పర్యవసానాలను ఆయన వివరించారు. సిందూర్ అనేది కొనసాగుతున్న ఆపరేషన్ అని అన్నారు. భారత్ మరిన్ని దాడులు చేయాల్సిన అవసరం లేదని, కానీ పాక్ దళాలు దాడిచేస్తే తిరిగి ఎదురు దాడి చేస్తామని అన్నారు. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షా, ఎస్.జయశంకర్, జె.పి.నడ్డా, నిర్మలా సీతారామన్ ప్రభుత్వం తరపున హాజరవగా, కాంగ్రెస్ నుండి లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, టిఎంసి నుండి సందీప్ బందోపాధ్యాయ, డిఎంకె నుండి టి.ఆర్. బాలులు సమావేశానికి

మిగతా 2వ పేజీలో..



## నివురు గప్పిన నిప్పులా...

### భారత్- పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తతలు

- పాక్‌తో సరిహద్దుల వద్ద గట్టి నిఘా
- రాజస్థాన్ సరిహద్దు మూసివేత
- వ్యతిరేక పోస్టులపై అప్రమత్తంగా ఉండాలని కేంద్రం హెచ్చరిక
- గుజరాత్ ఖావ్డా వద్ద డ్రోన్ పేలుడు
- అప్రమత్తమైన భద్రతా బలగాలు

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
ఆపరేషన్ సిందూర్ తరవాత ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింతగా పెరిగాయి. నివురు గప్పిన నిప్పులా పరిస్థితి ఉంది. పాక్ ప్రతి దాడులకు పాల్పడుతుందనే సమాచారం మేరకు భారత్ అప్రమత్తం అయింది. దాడులను ధీటుగా తిప్పికొట్టేందుకు సైన్యం సన్నద్ధంగా ఉంది. ఇకపోతే పాకిస్థాన్‌తో సరిహద్దులు పంచుకొంటున్న రాష్ట్రాల్లో భద్రతా చర్యలు యుద్ధప్రాతి పదికన జరుగుతున్నాయి. రాజస్థాన్‌లో 1,037 కిలోమీటర్ల మేరకు ఉన్న పాక్ సరిహద్దును సీల్ చేశారు. ఎవరైనా సరిహద్దుల వద్ద అనుమానాస్పదంగా వ్యవహరిస్తే.. కాల్చివేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. ఇక భారత వాయుసేన కూడా పూర్తి అప్రమత్తంగా ఉంది. మే 9వ తేదీ వరకు జోధ్‌పూర్, బికనేర్, కిషన్‌ఘర్ విమానాశ్రయాలను మూసివేశారు. గగనతలంలో యుద్ధవిమానాల గస్తీ కాస్తున్నాయి. ఇక్కడ మిసైల్ డిఫెన్స్ వ్యవస్థలను యాక్టివేట్ చేశారు. ఇక పంజాబ్‌లో ప్రభుత్వం కీలక చర్యలు తీసుకొంది. సరిహద్దుల్లోని ఆరు జిల్లాల్లో పాఠశాలలను మూసివేసింది. వీటిల్లో ఫిరోజ్‌పూర్, పఠాన్‌కోట్, ఫజ్లికా, అమృత్‌సర్, గురుదాస్‌పూర్, తార్న్ తరన్ ప్రాంతాల్లో 72 గంటలపాటు- స్కూళ్లను మూసివేశారు. రాష్ట్ర పోలీస్‌శాఖ, ఇతర దళాల్లో సెలవులను రద్దు చేసి.. సిబ్బంది తక్షణమే విధులకు హాజరుకావాలని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్లో నేడు కూడా పాకిస్థాన్ దళాలు శతఘ్ని గుండ్లను కాలుస్తున్నాయి. దీంతో మన సైన్యం దీటుగా బదులిస్తోంది. పౌర నివాసాలే

మిగతా 2వ పేజీలో..



### ఆపరేషన్ సిందూర్‌లో చిరకాల ఉగ్రవాది హతం

- కాందహార్ విమాన హైజాకర్ అబ్దుల్ రవూఫ్ మృతి

**న్యూఢిల్లీ :** ఆపరేషన్ సిందూర్‌లో భారత్ చిరకాల ప్రతీకారం కూడా తీరింది. 1999లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఐసీ-814 హైజాక్‌కు మాస్టర్‌మైండ్, జైషే ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ అజహర్ కూడా హతమయ్యాడు. బహావల్‌పుర్‌లోని మర్కజ్ సుబాన్ కాంప్లెక్స్‌పై భారత్ విరుచుకుపడింది. ఈ దాడిలో జైషే మొహమ్మద్ చీఫ్ మసూద్ అజర్ కుటుంబ సభ్యులు, సన్నిహితులు కలిపి 14 మంది మరణించారు. వీరిలో రవూఫ్ అజహర్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దాడిలో అజహర్ సోదరి, ఆమె భర్త, మేనల్లుడు, అతడి భార్య సహా పలువురు మృతి చెందినట్లు

మిగతా 2వ పేజీలో..

## పౌరులకు జాతీయ జెండాతో అంత్యక్రియలు చేస్తారా

- శవపేటికలపై పాక్ జెండాలు కప్పడంలో అర్థం ఏమిటో
- పాకిస్థాన్‌లో ఇలాంటి ఆచారం ఉందేమో
- ఉగ్రవాదులు లక్ష్యంగానే భారత్ సైన్యం దాడులు
- గతంలో దాడులకు సంబంధించిన వివరాలు ఎన్నో ఇచ్చాం
- పాక్ దేనికి సరైన సమాధానం ఇవ్వలేక పోయింది
- విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడి




**న్యూఢిల్లీ :** పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత్ చేపట్టిన సైనిక దాడుల్లో కేవలం ఉగ్రవాదులను మాత్రమే హతమార్చినట్లు- విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. పౌరులు చనిపోయారన్న పాకిస్థాన్ ఆరోపణలను ఆయన ఖండించారు. భారత సైనిక దాడుల్లో మరణించిన ముగ్గురు ఉగ్రవాదుల అంత్యక్రియలకు పాకిస్థాన్ ఆర్మీ అధికారులు హాజరైన చిత్రాన్ని విక్రమ్ మిస్రీ ప్రదర్శించారు. శవపేటికలపై పాకిస్థాన్ జెండాలు కప్పి ప్రభుత్వ లాంఛనాలతో పౌరులకు అంత్యక్రియలు నిర్వహిస్తారా అని ప్రశ్నించారు. మే 7న భారత్ జరిపిన సైనిక దాడులన్నీ

మిగతా 2వ పేజీలో..

## మెడికల్ కాలేజీ ద్వారా ఉచిత వైద్యం

- వైద్య సేవల కోసం భారీగా నిధులు వెచ్చింపు
- ఖమ్మంలో మెడికల్ కాలేజీ నిర్మాణానికి శంకుస్థాపన
- హాజరైన నలుగురు మంత్రులు



**ఖమ్మం- నీలగిరివార్త :**
ప్రభుత్వ మెడికల్ కళాశాల ద్వారా పేదలకు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఉచితంగా అందుతాయని,ఖమ్మం మెడికల్ కళాశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయటం చాలా సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఈ ప్రభుత్వం దొరల కోసమో పాలకుల కోసమో పని చేసే ప్రభుత్వం కాదని అన్నారు. 9065 సీట్లలో వైద్య విద్యను అందజేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించామన్నారు. పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 5,950 కోట్లు ఖర్చు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఒక్క ఏడాదిలో రూ. 11,482 కోట్లు ఖర్చు చేసిందన్నారు. వరంగల్‌లో సభ పెట్టి అడ్డగోలు మాటలు మాట్లాడిన వారికి ఈ లెక్కలు తెలియాలని చెబుతున్నానన్నారు. 90 లక్షల కుటుంబాలకు రూ. 10 లక్షల వరకూ లబ్ధి చేకూర్చి వైద్యం అందించామని తెలిపారు. గత ప్రభుత్వం గాలికి వదిలేస్తే రాజీవ్ ఆరోగ్యశ్రీ పెండింగ్ బిల్లులు అన్నీ క్లియర్ చేస్తున్నా మని ఆయన అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసిన వైద్య రంగాన్ని గాడిన పెడుతున్నామని భట్టి విక్రమార్క తెలిపారు.నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణానికి గురువారం డిప్యూటీ సిఎం భట్టి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల

మిగతా 2వ పేజీలో..

## ఇళ్లు కూల్చడం హైడ్రా పని కాదు

- హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోవాల్సిందే
- చెరువులను కబ్జా చేసిన వారిని వదిలి పెట్టేది లేదు
- హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంభంలో సీఎం రేంవత్



**హైదరాబాద్- నీలగిరివార్త :**
హైడ్రా అంటే కొందరికి కడుపు మంట అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే హైడ్రాపై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా అనేది పేదల ఇళ్లు కూల్చడానికి కాదని.. ఆక్రమణదారులను అడ్డుకోవడానికేనని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మన పూర్వీకులు ఇచ్చిన చెరువులను కాపాడుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. చెరువులు కనుమరుగైతే మన మనుగడ ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. 450 ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్‌ను కాపాడుకునేందుకు.. హైడ్రా ఉపయోగపడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో తొలి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి

మిగతా 2వ పేజీలో..

## నా కెరీర్ చివరి స్టేజీలో ఉంది!


- వెంటనే రిటైర్మెంట్ ప్రకటించే ఆలోచన లేదు
- చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ

**నీలగిరివార్త స్పోర్ట్స్ :**
తన కెరీర్ చివరి స్టేజీలో ఉందని చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ అంగీకరించాడు. అయితే వెంటనే రిటైర్మెంట్ ప్రకటించే ఆలోచన తనకు లేదని, సమయం వచ్చినప్పుడు దీనిపై నిర్ణయం తీసుకుంటానని చెప్పాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో బుధవారం కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 2 వికెట్ల తేడాతో సీఎస్కే విజయం సాధించింది. మ్యాచ్ అనంతరం ధోనీ మాట్లాడుతూ తన కెరీర్ చివరి దశలో ఉందని, రిటైర్మెంట్ సమయం దగ్గర పడిందని హింట్ ఇచ్చాడు. ప్రేక్షకులకు ధోని కృతజ్ఞతలు తెలిపాడు.గత నాలుగేళ్ల నుంచి

మిగతా 2వ పేజీలో..



## పునర్విభజన చట్టంలో అమరావతి





- రాజధాని భూ కేటాయింపులకు అనుమతి
- తల్లికి వందనం, అన్నదాత సుఖీభవపై చర్చ
- తీరప్రాంత , రక్షణరంగ పరిశ్రమల రక్షణకు చర్యలు
- జగన్ హయాం నాటి మూడు తీర్మానాలు వెనక్కి
- అమరావతికి వచ్చిన మోడీకి కృతజ్ఞతలు
- ఆపరేషన్ సింధూర్‌కు అభినందనలు
- ఎపి కేబినేట్‌లో పలు కీలక నిర్ణయాలు

**అమరావతి- నీలగిరివార్త :**
పునర్విభజన చట్టంలో అమరావతి పేరు చేర్చే ప్రతిపాదనకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతి పేరును పునర్విభజన చట్టంలో చేర్చేలా చట్ట సవరణ చేయాలని క్యాబినెట్ తీర్మానం చేసింది. ఈ తీర్మానాన్ని కేంద్రానికి పంపించనున్నారు. అలాగే, ఈ భేటీలో అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీకి క్యాబినెట్ ధన్యవాదాలు తెలిపింది. 47వ సీఆర్డీఏ సమావే శంలో తీసుకున్న నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. రాజధాని పరిధిలో వివిధ సంస్థలకు భూకేటాయింపులకు ఆమోదం తెలిపింది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ తదితర సంక్షేమ కార్యక్రమాలపై చర్చించింది. తీరప్రాంత భద్రత, రక్షణ

మిగతా 2వ పేజీలో..

## భాగ్యనగరానికి బ్యూటీస్!



- అందాల పోటీలకు హైదరాబాద్ వేదిక
- 109 దేశాల నుంచి కంటెస్టెంట్స్ రాక

**హైదరాబాద్- నీలగిరివార్త :**
ప్రపంచ అందాల పోటీలకు హైదరాబాద్ వేదికగా మారింది. 72వ మిస్ వరల్డ్ ఫెస్టివల్ ఈనెల 10 నుండి 31 వరకు జరగనుంది. ఇందులో భాగంగా ఇప్పటి వరకు 109 దేశాల నుండి కంటెస్టెంట్స్ నగరానికి చేరుకున్నారు. అయితే, ఇతర దేశాల నుండి మరికొంతమంది పోటీదారులు ఇంకా వచ్చే అవకాశముంది. శుక్రవారం లోగా మొత్తం అభ్యర్థులు నగరానికి చేరుకోనున్నారు. ఇక భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న నందిని గుప్తాతో పాటు, అథెన్నా క్రాస్బీ (అమెరికా), ఎమ్మా మోరిసన్ (కెనడా), వాలేరియా కాన్యావో (వెనిజులా) వంటి ప్రతినిధులు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. అమెరికా, దక్షిణాఫ్రికా, వెనిజులా వంటి ప్రముఖ దేశాలతో పాటు గ్వాడలూప్, గిబ్రాల్టర్, మార్టినిక్, క్యురాకావ్ వంటి చిన్న దేశాల నుంచి కూడా ప్రతినిధులు పాల్గొనడం విశేషం. విద్యార్థులు, డాక్టర్లు, న్యాయవాదులు, సామాజిక వేత్తలు, కళాకారులు, ఉద్యమకారులుగా ఉన్న పోటీదారులు తమ దేశాల తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక పోటీల్లో పాల్గొనే పోటీదారులు దాదాపు నెల రోజులపాటు తెలంగాణ లోని పర్యాటక, సాంస్కృతిక, వైద్య, చేనేత, ఆవిష్కరణ కేంద్రాలను సందర్శించనున్నారు. గత ఏడాది ముంబయిలో మిస్ వరల్డ్ ఈవెంట్ జరగగా.. ఈ ఏడాది మే 31న

మిగతా 2వ పేజీలో..

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

శుక్రవారం 9-5-2025





## మనమందరం భారతీయులం

ఆపరేషన్ సింధూర్ విజయంపై ఇండియన్ ఆర్మీకి కృతజ్ఞతలు

విజయవంతం పై హర్షం వ్యక్తం చేసిన ఇండియన్ ఆర్మీ

జక్కుల శ్రీనయ్య

కార్గిల్ ,పార్లమెంట్ పై దాడి ఆపరేషన్ లో పాల్గొన్న

ఇండియన్ ఆర్మీ పిలుపు వస్తే తక్షణమే బయలుదేరడానికి సిద్ధంగా ఉన్నా

గురువారం నుండి ఇంటింటికి ఆపరేషన్ సింధూర్ విజయాన్ని

మూడు రోజులపాటు పట్టణంలో ఇంటింటికి ఆపరేషన్ సిందూర్ పై

అవగాహన

భారతీయత తర్వాతే ఏదైనా

ఇండియన్ ఆర్మీకి శుభాకాంక్షలు

ఇండియన్ ఆర్మీ జక్కుల సీనయ్య



దేవరకొండ నీలగిరి వార్త

పహల్గాం దుర్ఘటన పట్ల భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్తాన్ ఉగ్రవాదులకు తగిన గుణ పాఠం చెప్పిందని ఇండియన్ ఆర్మీ జక్కుల శ్రీనయ్య అన్నారు. ఇటీవల జమ్మూ కాశ్మీర్లో పహల్గాంలో పర్యట కులను అత్యంత కిరాతకంగా కాల్చి చంపిన పాకిస్తాన్ ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండిస్తూ ఆయన మాట్లాడారు. భారత సైన్యానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పూర్తి స్వేచ్ఛనివ్వడం ఈ ఆపరేషన్ సింధూర్ లో ఉగ్రవాదులను తుద ముట్టించడం పట్ల భారత సైనికుడిగా గర్వంగా ఉందని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. తాను సైతం 18 సంవత్సరాలుగా ఆర్మీలో అవల్దార్ ప్లాట్ టన్ కమాండర్ గా పని చేశానని కార్గిల్ వార్ పార్లమెంట్ ఆపరేషన్లో పాల్గొన్నానని సగర్వంగా తెలుపుతున్నారు. ఇండియన్ ఆర్మీ పిలుపు వస్తే తాను సైతం వెళ్లడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఏది ఏమైనా అందరం భారతీయులం భారత్కు అండగా ఉండాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఆపరేషన్ సింధూరు విజయం పట్ల తాను దేవరకొండ పట్టణంలో మే 9 నుండి మూడు రోజులు ఇంటింటికి ఆపరేషన్ సింధూర్ విజయాలను తెలుపనున్నట్లు తన వెంట వందలాదిగా యువత మహిళలు కలిసి వస్తున్నారని ఆయన తెలిపారు .

## మహిళా శక్తి భవన నిర్మాణం పనులు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

మహిళా శక్తి భవన నిర్మాణం పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కలెక్టరేట్ వెనుక భాగంలో నిర్మిస్తున్న మహిళాశక్తి భవనం పనులను గురువారం రోజున కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళాశక్తి భవన నిర్మాణం పనులు వేగవంతం చేయాలని అన్నారు. నిర్మాణం పనులను పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు 5 కోట్ల రూపాయలతో పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. భవన నిర్మాణం పనులు నాణ్యతతో చేపట్టాలని, నిర్ణీత గడువులోగా నిర్మాణం పనులు పూర్తిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, చందర్, పంచాయతీ రాజ్ ఈఈ దుర్గా ప్రసాద్, ఇతర ఇంజనీర్లు, గ్రామీణాభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య



హనుమకొండ నీలగిరి వార్త.

రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన వరి ధాన్యాన్ని సకాలంలో తూకం జరిపించి, నిర్ణీత రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య నిర్వాహకులకు సూచించారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. నడికుడ మండలంలోని చర్లపల్లి లలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, రైస్ మిల్లులకు పంపించిన ధాన్యం నిల్వల గురించి, రైతుల ఖాతాలలోకి జమ చేసిన బిల్లుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అకాల వర్షాలు కురిసే ఆస్కారం ఉన్నందున ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, ధాన్యం తడిసిపోకుండా రైతులకు టార్పాలిన్స్ అందజేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ వంటి వసతులు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూడాలని, ముఖ్యంగా లారీల కొరత, హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని అన్నారు. గన్నీ బ్యాగులు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, తేమ శాతం కొలిచే మీటర్లు, గ్రెయిన్ క్యాలిపర్లు సరిపడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏ దశలోనూ రైతులు ఇబ్బందులు పడకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని నిర్వాహకులకు సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ నారాయణ, తహసీల్దార్ నాగరాజు, ఎపిఎం రమాదేవి, ఎఇఓ నాగరాజు తదితరులు ఉన్నారు.

## జూనియర్ కళాశాలలను పగడ్బందీగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

లెక్చరర్లకు బయోమెట్రిక్ విధానం ద్వారా

హాజరు నమోదు

ఫేయిలైన విద్యార్థులకు ప్రత్యేక

తరగతుల నిర్వహణ

జూనియర్ కళాశాలల అడ్మిషన్స్ పెంచాలి

ఇంటర్మీడియట్ శాఖ పై సమీక్ష

నిర్వహించిన కలెక్టర్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కాలేజీలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంటర్మీడియట్ శాఖపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇంటర్ 2025 ఫలితాల విశ్లేషణ, ప్రభుత్వ జూనియర్ కళాశాలల అడ్మిషన్స్, కళాశాలలో మౌలిక వసతులు కల్పన, రవాణా ఏర్పాట్లు, విద్యార్థుల సంక్షేమం వంటి పలు అంశాల పై కలెక్టర్ చర్చించి అధికారులకు పోలీసు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేసే లెక్చరర్లు, ఇతర సిబ్బందికి బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉతీర్ణత శాతం పెంచాలని అన్నారు. గత 10సంవత్సరాలలో ప్రశ్నా పత్రాలలో వచ్చిన ముఖ్యమైన పాఠ్యాంశాలను అభ్యాసన చేయించి సప్లమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫైర్ సేఫ్టీ ఆడిట్ వారం రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ పెరిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి స్టాఫ్, లెక్చరర్ కు కళాశాలలో జరిగే అడ్మిషన్స్ పై లక్ష్యాలను కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. కళాశాల సాధించిన మెరుగైన ఫలితాలు, మన దగ్గర ఉన్న నాణ్యమైన లెక్చరర్స్ వసతులను వివరిస్తూ అడ్మిషన్స్ పెంచాలని అన్నారు కళాశాలల అనుమతులు, అఫిలేషన్ రెన్యూవల్ దరఖాస్తులు సకాలంలో పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల సమీప రోడ్ల నుంచి ఆర్టీసీ బస్సులు నడిచేలా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శ్రీనివాస్ జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రాజా మనోహర్ రావు, జిల్లా మైనారిటీ అభివృద్ధి అధికారి భారతి, విద్యా ఫైర్ శాఖల అధికారులు ప్రిన్సిపల్లు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి నివేదికలపై రహస్యం ఎందుకు?

అంచనా బడ్జెట్ ఎంత ఆలయ నిర్మాణాన్ని

ఎప్పటిలోగా పూర్తి చేస్తారు...?

ఆలయాన్ని మూసివేసే అభివృద్ధి

చేయడమా.భక్తుల మనోభావాలు

పట్టించుకోరా....

రోడ్లు వెడల్పుపై అధికారులు బలవంత సర్వేలు

చేయడం సరికాదు

స్థానిక ఎమ్మెల్యే పట్టణ ప్రజల ఉపాధి

దెబ్బతీయకుండా చూడాలని సూచన

వేములవాడలో మీడియా సమావేశంలో

బిఆర్ఎస్ నేత చల్మెడ



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి అనంతరం ప్రధాన రహదారి వెడల్పు చేయాలని వేములవాడ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ చెలిమెడ లక్ష్మీనరసింహారావు ప్రభుత్వానికి సూచించారు. వేములవాడలోని తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ పోలీస్ లు ఇతర అధికారులు బలవంతంగా సర్వేలు నిర్వహించడం సరికాదన్నారు. ఆలయ అభివృద్ధి అనంతరం రహదారి వెడల్పు లో భాగంగా వ్యాపారులు స్వచ్ఛందంగా రహదారి వెడల్పు సహకరిస్తామని తెలుపుతున్నారని అన్నారు. దేవాలయ అభివృద్ధికి వారు సహకరిస్తామన్నప్పుడు అధికారులు వారి సూచనలు పరిగణలోకి తీసుకోవాలన్నారు. రాజన్న దర్శనానికి వచ్చే భక్తుల ద్వారా చిరు వ్యాపారులు, లాడ్జింగ్ కిరాణం వస్త్ర దుకాణం కొబ్బరి కాయలు ఆటో డ్రైవర్లు సుమారు 5000 మంది వరకు ఉపాధి పొందుతున్నారని అన్నారు వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధిపై సమగ్ర డిపిఆర్ రిపోర్ట్ ప్రజల ముందు ఉంచాలి ఓవైపు సీఎం నిధులు లేవని చెబుతుండగా రాజన్న ఆలయానికి ఎలా నిధులు వస్తాయో స్పష్టతను ఇవ్వాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు సింగల్ విండో చైర్మన్ రామ్మోహన్ రావు నాయకులు న్యాలకొండ రాఘవరెడ్డి రామతీర్థపు రాజు ప్రసాద్ రావు సిరిగిరి రామచందర్ గోలి మహేశ్ క్రాంతి కుమార్ వెంగళ శ్రీకాంత్ గౌడ్ జోగిని శంకర్ మల్లేశం గుడిసె సదానందం నరాల దేవేందర్, అంజద్ పాషా హింగే కుమార్ వాసాల శ్రీనివాస్ అనిల్ వెంకట్ రెడ్డి పైడ శ్రీనివాస్ చేపూరి రవీందర్ తదితరులు ఉన్నారు.

## శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా...



### 9 వ రోజు సర్వభూపాల వాహన సేవ

వరంగల్ సిటీ నీలగిరి వార్త.

వరంగల్ మహానగరంలోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈ రోజుతో తొమ్మిదవ రోజుకు చేరుకున్నాయి. అమ్మవారికి ఉదయం గం. 04-00లకు నిత్యాహ్నికం పూర్తిచేసి చతుస్థానార్చన జరిపిన తర్వాత అమ్మవారికి వసంతోత్సవం నిర్వహించారు. ఉదయం చతురస్తసేవ, సాయంకాలం విమానక సేవ (సర్వభూపాల వాహన సేవ) పై అమ్మవారిని ఊరేగించారు. అమ్మవారికి బలి ఉత్సవం జరిపిన పిమ్మట చతురస్తసేవ వైభవంగా నిర్వహించారు. సాయంకాలం సర్వభూపాల వాహనసేవ కూడా అత్యంత వైభవంగా నిర్వహింపబడినది. బ్రహ్మోత్సవాలలో ఈ రోజు ఉభయదాతలుగా తెలంగాణా రాష్ట్ర కుమ్మరి కులసంఘం వారు వ్యవహరించారు. హైదరాబాదు వాస్తవ్యులు ఆమంచి నాగపరిమళ-శ్రీనివాస రావు దంపతుల ఆధ్వర్యంలో అనేకమంది కుమ్మరి కుల పెద్దలు అమ్మవారికి పట్టువస్త్రాలు, పూలు, పండ్లు, పూజాద్రవ్యములు శిరస్సు మీద ధరించి మేళతాళాలతో వేదస్వస్తితో గుడిలోనికి ప్రవేశించి అమ్మవారికి సమర్పించారు. అనంతరం అమ్మవారికి షోడశోపచారపూజ జరిపి అమ్మవారి అనుజ్ఞతో స్నపనమండపంలోకి ప్రవేశించి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. తదుపరి నారీమణులచే అమ్మవారికి కుంకుమార్చన జరుపబడిన తర్వాత హెూమం జరిపారు. ఆ తర్వాత అమ్మవారికి చతురస్తసేవ నిర్వహించారు. సాయంకాలం విమానక సేవ (సర్వభూపాల వాహనసేవ) కూడా వైభవంగా నిర్వహించబడినది.



ఈ రోజు కార్యక్రమాలకు తెలంగాణా రాష్ట్ర కుమ్మరి సంఘం వారు పూజాదికములు నిర్వహింపజేయడమే గాక దాదాపు 1500 మందికి మహాన్నదానం కూడా నిర్వహించారు. ఈ రోజు కార్యక్రమంలో పాల్గొన్న కుమ్మరి సంఘం ప్రముఖులలో ఆమంచి రాజ్ ప్రదీప్-అనసూయ, ఆమంచి అనిల్ కార్తీక్-రాజేశ్వరి, ఆమంచి ధర్మరాజు-వందన, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవునూరి రాంమూర్తి ప్రజాపతి, జిల్లా అధ్యక్షులు రుద్రారపు కుమారస్వామి ప్రజాపతి, నాంపల్లి ప్రభాకర్, నాంపల్లి శ్రీనివాస్, ఇద్దగిరి రమేష్ మూర్తి, ఆవూనూరి కుమారస్వామి, పాలడుగుల నాగరాజు, డాఎఎ రాజ్ గోపాల్, సముద్రాల వెంకన్న, బాయికాడి కుమారస్వామి తదితరులతోపాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాలనుండి కుమ్మరి కుల సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

## పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్మించనున్న గోదాములకు శంకుస్థాపన

చేసిన పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల నీలగిరి వార్త.

గురువారం పిఏసిఎస్ పెంచికలపేట ఆధ్వర్యంలో నీరుకుల్ల గ్రామంలో రూ 90 లక్షల నిధులతో నిర్మించనున్న గోదాములకు పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు భూమి పూజ,శంకుస్థాపన చేశారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని,సహకార సంఘాల ద్వారా రైతులకు మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు.సన్న రకం ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ఇస్తుండడంతో యాసంగి సీజన్లో కూడా సన్నరకం వరి సాగు పెరిగింది అని అన్నారు.రైతులకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారమని, ఇలాంటి కీలకమైన రంగానికి సేవలందించడంలో పీఏసీఎస్లదే ముఖ్య పాత్ర అని అన్నారు.రైతులు ఆర్థికంగా చితికిపోకుండా సహకార సంఘాలు ఎంతో తోడ్పాటును అందిస్తున్నాయని అన్నారు.గత ప్రభుత్వాల హయాంలో సహకార సంఘాలు నిర్వీర్యమై ఉన్నాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సహకార సంఘాలను చైతన్యపరిచి అనేక రకాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. రైతులు పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న గోదాంలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## 11 నుండి భూ లక్ష్మీ దేవి జాతర మహోత్సవాలు

**ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరణ**




నీలగిరి వార్త నారాయణఖేడ్ మే 8 :

ఈ నెల 11 వ తేదీ నుండి 13వ తేదీ వరకు నారాయణఖేడ్ మండలం తుర్కపల్లి గ్రామంలో భూ లక్ష్మీ దేవి మహా శివుని జాతర మహోత్సవాలు ఆదివారం నుంచి అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వహకులు తెలిపారు జాతర సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో రంగురంగులతో తీర్చి దిద్దారు ఆదివారం ఉదయం 7 గంటలకు భూ లక్ష్మీ దేవి శివుని పూజ, నైవేద్య సమర్పణ కార్యక్రమం నిర్వహిస్తారు సాయంత్రం 4గంటలకు బండ్ల ఊరేగింపు, రాత్రి 9 గంటలకు బోనాల ఊరేగింపు నిర్వహించి భజన కీర్తనలు నిర్వహిస్తారు సోమవారం ఉదయం పాచిబండ్ల జాతర ప్రదర్శన సాయంత్రం 4గంటలకు కుస్తీ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు ఈ జాతర కార్యక్రమనికి భక్తులు దూర ప్రాంతాల నుండి జాతరకు భక్తులు తరలి వచ్చి తమ మొక్కుబడులు చెల్లించూకుంటారు మనూరు మండలం ఎల్గోయి గ్రామం నుంచి 50 ఎడ్లబండ్లు చుట్టూ ప్రక్క గ్రామల నుంచి రంగు రంగులతో ఏర్పాటు చేసిన ఎడ్ల బండ్లు ట్రాక్టర్లు ఈ జాతర ప్రదర్శనలో పాల్గొంటాయి శివుని గుడినీ సంగారెడ్డి జిల్లా పదవి విరమణ పొందిన సూపరింటెంటెంట్ బోయినీ విఠల్ తన సొంత డబ్బులతో తన తల్లి కీర్తి శేషులు బోహిని లాలమ్మ ఆశీస్సులతో లక్ష్మీ మందిరం ప్రక్కనే నిర్మించారు ఈ జాతారకు వచ్చే భక్తుల కొరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ నిర్వహకులు తెలిపారు.

## ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-



ఆపరేషన్ సిందూర్ కు మద్దత్తుగా ర్యాలీగా సైనికులకు సంగీబావ ప్రదర్శన చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సాయంత్రం 6:00 గంటలకు గాంధీ చౌక్ వద్ద నుండి ఎం ఆర్ వో ఆఫీస్ వరకు ర్యాలీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మా రెడ్డి రజిత వెంకట్రాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, మాజీ మున్సిపల్ చైర్మన్ తిరుమల సత్యనారాయణ ,కౌన్సిలర్ తిరుపతి, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్

**రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**




నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం కొత్తపేట గ్రామంలో నిర్మితమవుతున్న ఇందిరమ్మ ఇల్లును రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు గత ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇల్లు వచ్చాయని మళ్ళీ నేడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఇల్లు మంజూరు అయ్యాయని సంతోషం వ్యక్తం చేశారు..

**ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కును పంపిణి చేసిన ప్రభుత్వ విప్**

వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములవాడ పట్టణ అర్బన్ రూరల్ మండలాల పరిధిలోని 19 లక్షల 90 వేల విలువ గల 53 ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లా రవాణా కార్యాలయంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకల్లో కామారెడ్డి, డిటిఓ శ్రీమతి నాగలక్ష్మి ఎంవి శ్రీ ఇజాజహ్మద్ పాల్గొన్నారు.

## విద్యార్థులు సమ్మర్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలి



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రూరల్ మరిపల్లి కేజీవీబీలో గురువారం రోజున వేసవి సెలవుల్లో విద్యార్థులను నైపుణ్యాలను మరింత పదును పెట్టేందుకు అధికారులు శ్రీకారం చుట్టారు సెలవులను సద్వినియోగం చేసుకుంటూ వారిలోని సామర్థ్యాలను వెలికి తీసి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేలా కృషి చేస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో చదివే విద్యార్థులకు వేసవి శిబిరాల నిర్వహణకు సమగ్ర శిక్ష అధికారులు కార్యచరణ రూపొందించారు జిల్లాలోని 13 కేజీబీవీలో ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఈనెల 8 నుంచి 22 వరకు వేసవి శిబిరం వేములవాడ రూరల్ మర్రిపల్లి కేజీబీవీ లో ఏర్పాటు చేయటం జరిగింది.

ఉదయం 6 నుంచి సాయంత్రం 6 వరకు కార్యక్రమాలు ఉంటాయి ప్రస్తుతం 100 మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. ఈ శిబిరంలో రెండు విభాగాల్లో శిక్షణ ఉండనుంది మొదటి విభాగమైన ఫైన్ ఆర్ట్స్ లో సంగీతం నృత్యం చిత్రలేఖనం కంప్యూటర్స్ స్కిల్ బేసిక్ కోడింగ్ ఉంటుంది రెండో విభాగమైన అకాడమిక్ ఎన్రిచ్మెంట్ లో స్పీడ్ మ్యాచ్ యోగా స్పోకెన్ ఇంగ్లీష్ వివిధ రకాల ఆటలు నేర్పిస్తారు ఈ శిబిరాన్ని గురువారం జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డి ఈ ఓ మాట్లాడుతూ విద్యార్థులకు వేసవి శిబిరం యొక్క ప్రత్యేకతను గురించి వివరించడం జరిగింది. వేసవి సెలవుల్లో విజ్ఞానం తో పాటు వినోదాన్ని పొందుతూ పాఠ్యం శేతర అంశాలను నేర్చుకునే అవకాశం సమ్మర్ క్యాంప్ ల ద్వారా లభిస్తుందని ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థిని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అదే విధంగా తదుపరి జి ఈ సి వో పద్మజ మేడం గారు మాట్లాడుతూ విద్యార్థులకు వేసవి శిబిరం లో విజ్ఞానంతో పాటు వినోదాల ప్రాముఖ్యతను తెలుపుతూ విద్యార్థినులు ఆరోగ్య విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలని వారికి కావలసినటువంటి అన్ని సౌకర్యాలను వారు సమకూర్చినట్లు ఈ కార్యక్రమం ద్వారా తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లోకిని కిషన్ మాట్లాడుతూ విద్యార్థులను నేర్చుకునేటటువంటి ప్రత్యేకమైన కార్యక్రమాల గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మర్రిపల్లి కేజీబీవీ ప్రత్యేక అధికారి బి పద్మ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా టిజి పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ: జిల్లా కలెక్టర్



**మే 13న ఉదయం 11 గంటల నుంచి 1.30 వరకు పరీక్ష నిర్వహణ**

**2136 మంది అభ్యర్థుల కోసం 7 పరీక్ష కేంద్రాలు సిద్ధం**

**టిజి పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పై సమీక్ష నిర్వహించిన కలెక్టర్**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న జిల్లాలో మే 13న సజావుగా టిజి పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో టిజి పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులలో ప్రవేశాల నిమిత్తం మే 13న ఉదయం 11 గంటల నుంచి 1.30 వరకు జరిగే టీజీ పాలిసెట్ ప్రవేశ పరీక్ష సజావుగా నిర్వహించేందుకు అవసరమైన సకల ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సిరిసిల్ల జిల్లాలో మొత్తం 2136 మంది విద్యార్థులు టిజి పాలిసెట్ ప్రవేశ పరీక్ష రాస్తున్నారని వీరి కోసం 7 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో సిసి టివి కేమేరా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రశ్నా పత్రాల తరలింపు అవసరమైన బందోబస్తు కల్పించాలని అన్నారు పరీక్షా సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద కరెంట్ కోతలు ఉండవద్దని అన్నారు. విద్యార్థులకు అవసరమైన రూట్ లలో బస్సులు నడిచేలా చూడాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకేట్లతో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు ఈ సమావేశంలో సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటేశ్వర్లు డీఎస్పీ చంద్రయ్య,పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య, జిల్లా వైద్యాధికారి డా.రజిత, సెస్ ఆర్టిసి విద్యా మున్సిపల్ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గొర్ల మేకల సంతకు వచ్చే ప్రజల వద్ద అదనంగా డబ్బులు వసూలు




కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

గొర్ల మేకల సంతకు వచ్చే అమాయక ప్రజల వద్ద 10 రూపాయలు అదనంగా వాసులు చేస్తున్న వైనం. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గొర్ల మేకల అంగడి బజార్లో ఒక్కొక్క గొర్రె మేక పైన అదనంగా పది రూపాయలు వసూలు చేస్తున్న వైనం. కామారెడ్డి పురపాలక సంఘం వేలంపాటలో గొర్ల మేకల అంగడి బజార్లో ఒక్కొక్క గొర్రె గాని మేక గాని కొన్నవారు 40 రూపాయలు తీసుకోవాలి ,కానీ కాంట్రాక్టర్ ఒక్కొక్క గొర్రె పైన 10 పది రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారు, సంతలోకి వచ్చే అమాయ ప్రజలను మోసం చేస్తున్నారు, పురపాలక సంఘం కామారెడ్డి వారు 40 రూపాయలు తీసుకోమన్నారని,కానీ 50 రూపాయల ప్రింట్ కూడా చూపిస్తున్నారు ,, మున్సిపల్ నుండి 40 రూపాయలు తీసుకోవాలని రూల్ ఉంటే ఆ రూల్ ని పక్క పెట్టి ఒక్కొక్క గొర్రె మేక పైన పది రూపాయల చొప్పున ప్రతి గురువారం రోజు దాదాపు 15 వందల నుండి 2 వేల మేకలు గొర్లు మేకలు వస్తుంటాయి ప్రతి అంగడి రోజు 20 వేల రూపాయల లబ్ధి పొందుతున్నారు. ఇంత జరుగుతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరం. సంతకు వచ్చే అమాయక ప్రజల నుండి 10 రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారు.

## ఉగ్రమూకల ఆట కట్టించాల్సిందే




కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఉగ్రవాదుల ఆట కట్టించినప్పుడే దేశంలో శాంతి నెలకొంటుందని కామారెడ్డి విశ్వకర్మ కార్పెంటర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. పహల్‌గామ్ ఉగ్రదాడిలో మృతి చెందిన అమరులకు నివాళులర్పిస్తూ గురువారం పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పహల్‌గామ్ ఉగ్రదాడిలో మృతిచెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని పేర్కొంటూ ర్యాలీ తీశామన్నారు. పట్టణం లోని పట్టణంలోని కాళికాదేవి ఆలయం నుంచి పాంచ్ రస్తా, సుభాష్ రోడ్, రైల్వే కమాన్ నుంచి నిజాంసాగర్ చౌరస్తా వరకు ఈ ర్యాలీ కొనసాగింది. కార్యక్రమంలో కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సుదర్శన్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, సెక్రెటరీ రాజు, కోశాధికారి నాగభూషణం, సహాయ కోశాధికారి రమేష్, సహాయ కార్యదర్శి వెంకట స్వామి, ముఖ్య సలహాదారులు బ్రహ్మం, గంగాధర్, మారుతి, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నూతన కార్యవర్గ సభ్యునిగా పోతుగంటి సాయిలు ఎన్నిక

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-



కామారెడ్డి జిల్లాలో భారతీయ జనతా పార్టీ నూతన కార్యవర్గ సభ్యుల నియామకంలో భాగంగా శ్రీ పోతుగంటి సాయిలు విశ్వాసాన్ని పొందుతూ జిల్లా స్థాయి కార్యవర్గ సభ్యునిగా ఎన్నికయ్యారు. ఆయనకు ఈ పదవిలో ఎన్నిక కావడం జిల్లాలో హర్షాతిరేకాలు నెలకొన్నాయి. పొతుగంటి సాయిలు గారు గతం లో సుదీర్ఘకాలం పాటు ప్రజా సేవలో నిమగ్నమై, స్థానిక సమస్యలపై నిరంతర పోరాటం చేసిన కృషికి గుర్తింపుగా ఈ పదవి లభించింది. ఆయన నాయకత్వం జిల్లాలో అభివృద్ధి పనులకు దోహదం చేస్తుందని ఆశాభావం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ, నాకు ఈ అవకాశం కలిగించిన భారతీయ జనతా పార్టీకి, అలాగే ప్రతీ ఒక్క నాయకునికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానని, నిశ్చయిస్తున్నాను" అని చెప్పారు.

## పలు సమస్యలపై జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన బార్ కార్యవర్గం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

సానుకూలంగా స్పందించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యవర్గం గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నీరజ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వేములవాడ కోర్టులో మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఏర్పాటు ఫస్ట్ అడిషనల్ కోర్టు కోనరావుపేట మండలాన్ని వేములవాడ కోర్టుకు బదిలీ చేయుట కోర్టు బిల్డింగ్ పై అంతస్తు నిర్మాణం తదితర అంశాలపై వినతిపత్రం సమర్పించడం జరిగింది. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిని మాధవి, జిల్లా న్యాయ సేవాధికారిక సంస్థ కార్యదర్శి రాధికా జశ్వాల్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి రాజన్న లడ్డు ప్రసాదం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి ఉపాధ్యక్షులు కటకం జనార్దన్, లైబ్రరీ సెక్రెటరీ పంపరి శంకరయ్య, కనికరపు శ్రీనివాస్ గుడిపల్లి మహేష్, మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ, తమ్మిరి అన్నపూర్ణ పాల్గొన్నారు.

## ముదిరాజుల కులదైవం పెద్దమ్మతల్లి గుడి నిర్మాణానికి భూమి పూజ

**పాల్గొన్న వెల్లుట్ల సంతోష్ కుమార్**



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి మండలంలోనీ వెల్లుట్ల గ్రామంలో ముదిరాజుల కుల దైవమైన పెద్దమ్మతల్లి గుడి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, ముదిరాజుల సంఘం సభ్యులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. భూమి పూజను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం ప్రసాద పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలు, దాతలు ఆలయ నిర్మాణానికి సహకరించాలని సంఘం నేతలు కోరారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు మాజీ సర్పంచ్ గంట సాయిలు,దాసరి అంజయ్య,చీకుల రాములు,నర్వ శంకర్,బైండ్ల గోపాల్,నాట్కరి సాయిలు,కృష్ణ, గంగాధర్, శ్రీకాంత్, ఓట్లం సాయిలు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్ ర్యాలీకి కాంగ్రెస్ నేతల సంఘీభావం



నీలగిరి వార్త ఎల్లారెడ్డి.

టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సందేశం మేరకు, ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసన సభ్యులు మదన్ మోహన్ ఆదేశాల ప్రకారం, గురువారం ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో "ఆపరేషన్ సిందూర్" సైనికులకు సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మాట్లాడుతూ దేశ రక్షణ కోసం నిరంతరం విధుల్లో నిమగ్నమై ఉండే మన సైనికుల పట్ల సంఘీభావం తెలిపే ఉద్దేశంతో ఈ ర్యాలీ చేపట్టాం. 'ఆపరేషన్ సిందూర్' కార్యక్రమం ద్వారా దేశభక్తిని ప్రేరేపిస్తూ, ప్రజల్లో జాతీయ చైతన్యాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉంది. ఈ సంఘీభావ కార్యక్రమంలో యువత, పార్టీ కార్యకర్తలు, ప్రజలు చురుకుగా పాల్గొనడం హర్షణీయం" అని అన్నారు. ర్యాలీలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్.. దేశ ఐక్యతకు నిదర్శనం -రవీందర్ యాదవ్

**ఉగ్రస్థావరాలపై భారత్ దాడి శుభపరిణామం**

**పాక్ లోని ఉగ్ర వాదులను ఏరిపారేయాల్సిందే**

**కేంద్రం చర్యలకు మద్దతు తెలిపిన రవీందర్ యాదవ్**

**పెహల్‌గామ్ ఘటన బాధాకరమైనది**

**ప్రతీకారం తీర్చుకోవాల్సిందేనని రవీందర్ యాదవ్ వెల్లడి**

శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి



ఆపరేషన్ సిందూర్ విజయవంతమైనందుకు ఆనందంగా ఉందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. దశాబ్దాలుగా సహనం.. సహనం.. మితిమీరిన సహనంతో చేతులు కట్టేసిన సమస్త భారత్‌కు ఆపరేషన్ సింధూర్‌తో తిరిగి భారత సమాజంలో వీరత్వాన్ని నింపిన త్రివిధ దళాధిపతులకు, వారికి వెన్నంటి నిలబడ్డ ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్నా మీ వెన్నంటే మేము ఉంటామని రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు. పెహల్గామ్ లో పాక్ చేసిన ఉగ్రదాడికి భారత్ ఆపరేషన్ సిందూర్ తో గట్టి జవాబును ఇచ్చిందన్నారు. మరిన్ని ఉగ్రస్థావరాలను సైతం పాక్ లో లేకుండా భారత్ చేయాలని కేంద్రాన్ని కోరారు. పాకిస్థాన్ ఉగ్రవాదులను పెంచి పోషిస్తుందని ఆరోపించారు. పుల్వామా, ఉరి ఘటనలు మరిచిపోలేనివన్నారు. పర్యాటకులను టార్గెట్ చేసి పెహల్గామ్ లో ఉగ్రవాదులు దాడులు చేయడం జరిగిందన్నారు. పాక్ లోని ఉగ్రవాదులను ఏరిపారేయాలని ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ కేంద్రాన్ని కోరారు. ఆపరేషన్ సిందూర్ తో ఆగిపోవద్దన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుదిట్టమైన భద్రతను కొనసాగించాల్సిన బాధ్యత ఉందన్నారు. దేశంలోనూ ఉగ్రదాడులు జరిగే ప్రమాదం ఉన్నందున ప్రజలు అంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## శ్రీ కాళికాదేవి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా

**తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**





తాండూరు / మే 8 : శ్రీ కాళికాదేవి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం తాండూరు పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కాళికాదేవి దేవస్థాన పాలకమండలి పదవి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం దేవాదాయ శాఖ అధికారులు కమిటీ చైర్మన్ పి. బస్వరాజ్, సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా చైర్మన్ గా ఎన్నికైన బస్వరాజు ,ఆలయ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆలయ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేసి అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, నాయకులు దారాసింగ్ , డాక్టర్ సంపత్ కుమార్, ఉత్తమ్ చెంద్, వడ్డే శ్రీనివాస్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని అభినందించిన మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణానికి చెందిన చిన్న దర్గా మూటవల్లి సయ్యద్ హమ్జాద్ అలీ కుమారుడు అష్రాఫ్ పదో తరగతి పరీక్షల్లో 565 మార్కులు పొందిన సందర్భంగా దేవరకొండ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అష్రాఫ్ ను అభినందించారు. ఈ సందర్భంగా శాలువాతో అష్రాఫ్ ని ఆయన సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... పేద కుటుంబంలో జన్మించి అత్యధిక మార్కులు సాధించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఉన్నత చదువులో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. పేద విద్యార్థులకు అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రమావత్ రమేష్,ఖాదర్ బాబా,మకాం చంద్రమౌళి,పొట్ట మధు, ఎస్.కె.జమిర్ బాబా,గందురి లక్ష్మణ్,బాబా, బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



నీలగిరి వార్త ప్రతినిధి మఠంపల్లి:

మఠంపల్లి మండల కేంద్రములోని రైతు వేదికలో జరిగిన ఎరువుల డీలర్ల సమావేశంలో మఠంపల్లి మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఖరీఫ్ లో రైతులకు నాణ్యమైన విత్తనములు సరపరా చేయాలని, ఎరువుల కొరత లేకుండా చూడాలని, డీలర్లకు తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హుజూర్ నగర్ ఎ. డీ. ఎ. గారు,మఠంపల్లి మండల ఎ. ఓ. శ్రీనివాస్ గారు, మఠంపల్లి మండల ఎ. ఇ. ఓ లు, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

## హైదరాబాద్ మెట్రో బుక్‌ఫెయిర్ పోస్టర్ ఆవిష్కరణ

**- పోస్టర్‌ను ఆవిష్కరించిన శాసనసభ్యులు అరికెపూడి గాంధీ**

**- ఈ నెల 16 నుంచి 25వ తేదీ వరకు పుస్తక ప్రదర్శన**

**- పుస్తకప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపు**




శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

హైదరాబాద్: సమాజంలో పుస్తకాల పట్ల అవగాహన పెంచాలని శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ అన్నారు. ప్రస్తుతం సెల్‌ఫోన్‌లలో లీనమైపోయే సంస్కృతికి ప్రజలు అలవాటు పడిపోయారని, ఇటువంటి సందర్భంలో తెలంగాణ బుక్ ట్రస్ట్ ముందుకు వచ్చి రాష్ట్రవ్యాప్తంగా పుస్తక ప్రదర్శ కార్యక్రమాలను బ్రహ్మాండంగా నడిపిస్తుందని తెలియజేశారు. అయితే, ఈ నెల 16 నుంచి 25వ తేదీ వరకు తెలంగాణ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లిలో మెట్రో బుక్ ఫెయిర్ జరగనున్నది. ఈ నేపథ్యంలో అరికెపూడి గాంధీ మెట్రో బుక్‌ఫెయిర్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, హైదరాబాద్‌లో జరిగే మెట్రో బుక్ ఫెయిర్‌ను పుస్తక ప్రియులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బుక్ ఫెయిర్‌లో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అంతేకాకుండా, పుస్తకాల పట్ల అవగాహన అనేది ప్రతి ఒక్కరికి చాలా అవసరమని పేర్కొన్నారు. పుస్తక పఠనం అవసరాన్ని గుర్తించిన తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, 1956లోనే నేషనల్ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శనను దేశవ్యాప్తంగా ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ప్రస్తుత యువతరం అంతా కూడా సెల్‌ఫోన్‌లలో లీనమైపోతున్నారని, పుస్తకాలను చదవడం ఒక అలవాటుగా మార్చుకోవాలని అరికెపూడి గాంధీ అన్నారు. "మియాపూర్‌లోని శేర్‌లింగంపల్లి నియోజకవర్గం అత్యధిక జనాభా, విద్యాసంస్థలు ఉన్నటువంటి ప్రదేశం. అంతేకాకుండా ఐటీ రంగం బాగా విస్తరించిన ప్రాంతం. అన్ని వర్గాల ప్రజలు ఉన్నటువంటి మియాపూర్‌లో బుక్ ఫెయిర్ పెట్టడం చాలా సంతోషకరంగా ఉంది" అని అన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ బుక్‌ట్రస్ట్ నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. పుస్తక ప్రదర్శనలో విద్యార్థులు, తల్లిదండ్రులు, యువత పాలుపంచుకుని బుక్‌ఫెయిర్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బుక్‌ట్రస్ట్ నిర్వాహకులు కోయ చంద్రమోహన్, ప్రైవేట్ విద్యాసంస్థల(ట్రెస్మ) రాష్ట్ర చైర్మన్ శివరాత్రి యాదగిరి, ఏఐఎఫ్‌డీవై రాష్ట్ర నాయకులు వనం సుధాకర్, దశరథ్ నాయక్, స్థానిక కాంగ్రెస్ నాయకులు చంద్రకాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తప్పవు: ఎస్సై

మునగాల ప్రతినిధి(పాతకోట్లనాగరాజు) నీలగిరివార్త:మే08



మునగాల:మండలపరిధిలోని జాతీయరహదారిపై ఇటీవల కాలంలో రోడ్డుప్రమాదాలు అధికంగాజరుగుతున్నందున మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎస్సై బి ప్రవీణ్ కుమార్ అన్నారు, అదేవిధంగా తమ ఇంట్లోని 18 సంవత్సరాలలోపు వయస్సు ఉన్న మైనర్లు కు వాహనాలు ఇచ్చినట్లయితే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలుతీసుకొనికేసులునమోదు చేస్తామని, ఎస్సై ప్రవీణ్ కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు, కార్ డ్రైవింగ్ నడిపేవారు తప్పకుండా సీటు బెల్టు ధరించాలనితెలిపారు. ద్విచక్ర వాహనదారులు, ప్రతిఒక్కరూ హెల్మెట్ తప్పకుండా ధరించి తమ వాహనంపై ఇద్దరుకు మించి ప్రయాణం చేయొద్దని అన్నారు, ట్రాఫిక్ నిబంధనలనుపాటిస్తూ రోడ్డు భద్రత చర్యలను అనుసరించి ప్రతి ఒక్కరూ రోడ్లపై ప్రయాణం చేయాలని సూచించారు, వారి ప్రాణాలకు ఎలాంటి హాని జరగకుండా ఉండటంతో పాటు ఎదుటి వారి ప్రాణాలకు కూడా ఎలాంటి హాని జరగదని, కావున మండల ప్రజలు, స్థానిక పోలీస్ శాఖ వారికి సహకరించాలని తెలిపారు.

## శివపార్వతుల దీవెనలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**ఘనంగా రామలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం**

**హర హర మహాదేవ శంభో శంకర...మారుమ్రోగిన పోలేని గూడెం .**

**దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్..**

నీలగిరి వార్త కోదాడ సూర్యాపేట జిల్లా.





శివపార్వతుల దీవెనలతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. చిలుకూరు మండలంలో పోలేని గూడెం గ్రామంలో పార్వతి సమేత రామలింగేశ్వర విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆ పరమశివుని అనుగ్రహంతో ప్రజలు ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అన్నారు. గ్రామాల్లో ఆలయాలు నిర్మించుకొని ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం వలన ప్రజలందరికీ మంచి జరుగుతుందని తెలిపారు . ప్రతిష్ఠ మహోత్సవం లో ప్రజలు తండోపతండాలుగా ఆలయాల జరిగే ఉత్సవాల్లో పాల్గొంటున్నారు. గ్రామం అంతా హర హర మహాదేవ శం భో శంకర అనే కీర్తనలతో మార్మోగి పోయాయి. ఆధ్యాత్మి కతతో మానసిక ప్రశాంత లభిస్తుందని ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి అజయ్ కుమార్, మునగాల మండల పార్టీ అధ్యక్షుడు రమేష్, చిలుకూరు మండల నాయకులు తాళ్లూరు శ్రీనివాస్, నాయకులు రాఘ వేంద్ర, స్థానిక నాయకుడు బెల్లంకొండ ఆంజనేయులు, పోలేని గూడెం బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఐ.వి.వో 100 అడుగుల జాతీయ జెండా వద్ద సింధూర్ ఆపరేషన్

నీలగిరి వార్త కోదాడ సూర్యాపేట జిల్లా....



ఐ వి వో సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో 100 అడుగుల జాతీయ జెండా వద్ద ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా అభినందనల వెల్లువ, బాణసంచాతో సంబురాలు. గురువారం నాడు కోదాడలోని 100 అడుగుల జాతీయ జెండా వద్ద ఆపరేషన్ సిందూర్ అభినందన సభకు అధ్యక్షత వహించిన ఐవి వో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వెటరన్ డా: గుండా మధుసూదన్ రావు మాట్లాడుతూ ముష్కరుల స్థావరాలపై నిప్పుల వర్షం కురిపించి,80 మందికి పైగా ఉగ్రవాదులను హతం చేసి,"ఆపరేషన్ సిందూర్" విజయవంతం చేసిన భారత సైన్యానికి అభినందనలు తెలిపి, త్రివిధ దళాలు తలచుకుంటే దేన్నైనా సాధించవచ్చు అని నిరూపించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఐ వి వో జాతీయ అధ్యక్షులు వెటరన్ జోగేంద్ర సింగ్ సెంగర్,రాష్ట్ర అధ్యక్షులు వెటరన్ వుజ్జిని రవీందర్ రావు గార్ల సూచన మేరకు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో వెటరన్ కె.వెంకన్న డిస్ట్రిక్ట్ ట్రెజరర్ ,పాట్రన్ డా: జగిని ప్రసాద్, సామినేని రమేష్ డిస్ట్రిక్ట్ అడ్వైజర్,జిల్లా యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ (అడ్మిన్) సేకు శ్రీనివాస రావు, జి.నవీన్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ (వెస్ట్), బెలిదె భరత్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ (వెస్ట్), షేక్ రహీమ్ యూత్ వింగ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ , ఐ వి వో కుటుంబ సభ్యులు పాల్గొని చివరగా ఆనందోత్సాహాలతో బాణసంచా కాల్చారు.

## పౌరుల శాంతి భద్రతలు, రక్షణ దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా పోలీసుల విస్తృత తనిఖీలు

**కె. నరసింహ ఐపిఎస్ ఎస్పి సూర్యాపేట జిల్లా**

నీలగిరి వార్త, సూర్యాపేట:-





దేశ సరిహద్దుల వెంట ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా జిల్లాలో పోలీస్ శాఖ పౌరుల రక్షణ, శాంతిభద్రత రక్షణలో ముందస్తు భద్రత చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ తెలిపారు. దీనిలో భాగంగా గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా సెక్యూరిటీ సిబ్బంది డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది బస్టాండ్ లు, జాతీయ రహదారి, ఫ్లై ఓవర్లు, వ్యాపార సముదాయాలు, ముఖ్యమైన కూడళ్ల వద్ద హై సెక్యూరిటీ తనిఖీలు నిర్వహించామని అన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా సిబ్బందిని అందరినీ అప్రమత్తం చేశామనీ, ప్రభుత్వ ఆదేశాల దృష్ట్యా పోలీసులకు సెలవులు రద్దు చేసి 24 గంటలు విధుల్లో ఉండేలా ఆదేశాలు ఇచ్చామని,ముఖ్య పట్టణాల్లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నామనీ అన్నారు. సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా పౌరుల దేశ భద్రతకు, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఎవరు కూడా సోషల్ మీడియా నందు అనుచిత పోస్టింగులు కానీ అనుచిత వ్యాఖ్యలు కానీ పెట్టొద్దని, తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయవద్దని ఎస్పి కోరారు. సున్నితమైన పరిస్థితులు దృష్టిలో ఉంచుకుని చట్టానికి లోబడి నడుచుకోవాలనీ అన్నారు. పౌరులను రెచ్చగొట్టేలా, మతాల మధ్య విద్వేషాలు కలిగేలా ఎవ్వరూ మాట్లాడవద్దని కోరారు. అనుమానితుల సమాచారం పోలీసు వారికి తెలియపరచాలనీ అన్నారు. సోషల్ మీడియా పై పోలీస్ శాఖ పూర్తి స్థాయి నిఘా ఉంచినదని తెలిపినారు.

**జిల్లా కేంద్రంలో సెక్యూరిటీ సిబ్బంది విస్తృత తనిఖీలు..**

తనిఖీల్లో పాల్గొన్న డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసు. కొత్త బస్టాండ్, హైటెక్ బస్టాండ్ ప్రాంగణాలలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. బస్సులు నిలుపు ప్రాంగణాలను, దుకాణాలు, బస్సులు, ప్రయాణికుల లగేజీ, అనుమానిత వ్యక్తులను తనిఖీ చేశారు. పట్టణంలో మెరుగైన భద్రత కల్పించడం, డ్రగ్స్, గంజాయి లాంటి మాదకద్రవ్యాలు, నిషేధిత పదార్థాల అక్రమ రవాణా నిరోధించడం, కొత్త వ్యక్తుల కదలికలు గుర్తించడం లో భాగంగా జిల్లా కేంద్రంలో విస్తృతంగా ఈ తనిఖీలు నిర్వహించారు. గుర్తింపు నిర్ధారణ లేని వ్యక్తులకు, అనుమానితులు లాడ్జిల నందు వసతి ఇవ్వవద్దు అని కోరారు. మాదకద్రవ్యాలు గుర్తించే డాగ్, పేలుడు పదార్థాలు గుర్తించే డాగ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది తనిఖీలు చేశారు.


## హలో కిడ్స్ ఫిలాసఫి ప్రే స్కూల్ ప్రారంభం



శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

హఫీజ్పేట్ డివిజన్ ,వినాయక్ నగర్ రోడ్ లో హలో కిడ్స్ ఫిలాసఫీ ప్రే స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ స్థానికులతో కలిసి పాల్గొనడం జరిగింది జితేందర్ కూడా ఉన్నారు.

## డెకరేషన్ సామాగ్రి దగ్ధం



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని మార్కెట్ యార్డ్ సమీపంలో డెకరేషన్ సామాగ్రి అగ్నికి హోహుతి అయింది. గురువారం మధ్యాహ్నం సమయంలో (చంద్ర డెకరేషన్ )వనం చంద్రమౌళి డెకరేషన్ సామాగ్రి ఒకసారిగా మంటలు చేరేగాయి. సమీప వ్యక్తులు అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇవ్వడంతో మంటలను ఆర్పినారు. ఆస్తి నష్టం 50,000 ఉండొచ్చని అగ్నిమాపక అధికారులు తెలిపారు. డెకరేషన్ సామాగ్రికి అనుకొని ఉన్న గంధి రామలింగం ఇంటి ఏసి భాగాలు మంటలకు కాలిపోయాయని గాంధీ రామలింగం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైర్ అగ్నిమాపక ఎస్సై రామలింగం, సిబ్బంది నాగోల్ మీరా ,నవీన్, బ్రహ్మం, రవి ,నాగరాజు, జాంగిర్ లు పాల్గొని మంటలను ఆర్పినారు.

## ఉగ్రవాదులు దాడికి నిరసనగా కవి సమ్మేళనం



నీలగిరి వార్త కోదాడ సూర్యాపేట జిల్లా....

కోదాడ రచయితల సంఘం ఆధ్వర్యంలో బుదవారం పెన్షనర్ భవనం లో పహాల్ గాం ఉగ్ర దాడికి నిరసనగా కవి సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేయడం, ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమం అని ముఖ్య అతిథి గా పాల్గొన్న విశ్రాంత అంధ్రోపన్యాసకులు మంత్రి ప్రగడ భరతా రావు అన్నారు. ఈ దాడిని కుల, మత,ప్రాంతీయ, వర్గాల కు అతీతంగా దీన్ని నిరసిస్తూ ఖండి%శీ%చారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పెన్షనర్ల సంఘం ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య , కోదాడ రచయితల సంఘం అధ్యక్షుడు పుప్పాల కృష్ణమూర్తి,కోశాధికారి యస్ యస్ రావు,కవులు మంగయ్య గౌడ్, తుమ్మా రాజా,జానకిరామ్, సాదే సురేష్,గడ్డం నర్సయ్య, జాన్ షరీఫ్,పలువురు పాల్గొన్నారు. పాల్గొన్న కవులు పహల్ గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ తమ కవితలను వినిపించారు. ఉగ్ర దాడిలో మరణించిన వారికి మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు...

## భారత సైనికులకు సంఘీభావ ర్యాలీ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



గత నెల 22వ తేదీన జమ్మూ కాశ్మీర్లోని ప్రహల్గాం, బైసరన్ పర్యాటక ప్రాంతంలో ఉగ్రదాడులకు ప్రతీకారంగా భారత సైన్యము 06-05-2025 మంగళవారం రాత్రి 1 గంటల నుండి 2 గంటల మధ్య దాదాపు 20 నిమిషాల వ్యవధిలో 24 అత్యాధునిక మిసైల్స్ తో పాకిస్తాన్లోని ఉగ్ర శిబిరాలపై దాడులు చేసి సుమారు వందమంది ఉగ్రవాదులను హతమార్చి, వందల మందిని గాయపరిచారు. ఇట్టి భారత త్రివిధ సైనిక దళాల పరాక్రమాన్ని కొనియాడుతూ వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో, గురువారం రోజున ఉదయం 07:00 గంటలకు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో "భారత సైనికులకు సంఘీభావ ర్యాలీ" నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా చాంబర్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశం ఎంత శాంతి కాముక దేశమైనను, శత్రు దేశాల, మానవాళి మనుగడకు వ్యతిరేకముగా, ఉగ్ర దుశ్చర్యలకు పాల్పడుతున్న వారికి తగు రీతిన బుద్ధి చెప్పగలమని ఈ సింధూర్ ఆపరేషన్ తో ప్రపంచానికి తెలియజేసినది. ఐక్యరాజ్యసమితిలో పరువు పోగొట్టుకున్న పాకిస్తాన్, ఆకలి కేకలతో అలమటిస్తున్న తన ప్రజలను పట్టించుకోకుండా, ఉగ్రవాదులను పెంచి, పోషించి మన దేశం పైకి ఉసిగొలుపుతున్న తరుణములో, పాకిస్తాన్ లోని ఉగ్రమూకల పరిశ్రమలను కూకటి వేళ్ళతో సమూలంగా పెకిలించి, నాశనం చేసి పాక్ వెన్నులో వణుకు పుట్టించిన మన సైనిక దళాలలోని మహిళామణుల సామర్థ్యాన్ని రుచి చూపించడం మనందరికీ ఎంతో గర్వకారణం. అట్టి పరాక్రమవంతమైన, మన దేశ త్రివిధ దళాల సైనికుల సామర్థ్యపు స్ఫూర్తిని, ధైర్యాన్ని, ఆత్మస్థైర్యాన్ని కొనియాడుతూ వారికి మన మద్దతుగా సంఘీభావ ర్యాలీ వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో నిర్వహించినారు. ఈ సంఘీభావ ర్యాలీ నందు వరంగల్ చాంబర్ గౌరవ ప్రధాన కార్యదర్శి మడూరి వేద ప్రకాష్ , చాంబర్ మాజీ అధ్యక్షులు శ్రీ కటకం పెంటయ్య , దిడ్డి కుమారస్వామి , కోశాధికారి అల్లె సంపత్ , సంయుక్త కార్యదర్శి సాగర్ల శ్రీనివాస్ , ఛాంబర్ అన్ని సెక్షన్ల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు,గౌరవ సభ్యులు, వ్యాపారస్తులు, గుమస్తా, దడవాయి, హమాలీ, కార్మిక సోదరులు రైతులు పాల్గొని తమ మద్దతును తెలియజేసినారు.

## జల్ హి అమృత్ శిక్షణకు హాజరైన బల్దియా కమిషనర్

**డాక్టర్ అశ్విని తానాజీ వాకడే.**

**మెట్రో వాటర్ సప్లై%ం% సీవరేజ్ బోర్డ్ నిర్వహిస్తున్న మురుగునీటి శుద్ధీకరణ పద్ధతుల పరిశీలన.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్ అర్బన్ గవర్నెన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్, ఆస్కీ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్లో రాష్ట్రంలోని పది మున్సిపల్ కమిషనర్లతో (జల్ హి అమృత్ అటల్ మిషన్ ఫర్ రిజువనేన్స్ అండ్ అర్బన్ ఇన్ ట్రాన్స్ఫర్మేషన్) 2.0 క్రింద నిర్వహించిన ఒకరోజు శిక్షణ శిబిరం, కార్యశాలలో జి డబ్ల్యు ఎం సి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే పాల్గొన్నారు.జల్ హి అమృత్ 2.0 లక్ష్యం, మురుగునీటిని శుద్ధి చేసి పునర్వినియోగించడం ద్వారా నీటి నిర్వహణను మెరుగుపరచడం, శుద్ధి కర్మాగారాల నిర్వహణకు సమర్థవంతంగా చేయించడం తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది.అనంతరం హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ నిర్వహిస్తున్న మురుగునీటి శుద్ధీకరణ పద్ధతులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది.వ్యర్థజల పునర్వినియోగ వనరుల కేంద్రం (డబ్ల్యు ఆర్ ఆర్ సి)ను ఏర్పాటు చేయడానికి మరియు పట్టణ వ్యర్థజల శుద్ధి ప్లాంట్లను (యు డబ్ల్యు టి పి ఎస్) బలోపేతం చేయడానికి అవసరమైన నైపుణ్యాలపై అవగాహన కలిగించారు.హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సివరేజ్ బోర్డ్ యొక్క శుద్ధి చేసిన నీటి పునర్వినియోగం, బయోసాలిడ్ నిర్వహణలోని కొన్ని ఉత్తమ పద్ధతులను బృందానికి క్షేత్రస్థాయి లో పరిచయం చేశారు.అలాగే అమృత్ 2.0 లక్ష్యాలు, ప్రోత్సాహక నిధులను సమర్థవంతంగా వినియోగించేందుకు అవసరమైన ప్రతిపాదనలు తయారు చేయడం మరియు సమీక్షించడం పై వర్క్ షాప్ లో అవగాహన కలిగించారు.

## దేవరకొండ పోలీస్ స్టేషన్లో శాంతి సమావేశం




దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పోలీస్ స్టేషన్ లో అసిస్టెంట్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ మౌనిక ఐపీఎస్ పీస్ శాంతి సమావేశం గురు వారం నిర్వహించారు .ఈ సందర్భంగా మౌనిక ఐపీఎస్ మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ గురించి ఎవ్వరు కూడా తప్పుడు ప్రచారం చేయవద్దని అదేవిధంగా సోషల్ మీడియాలో వచే తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు అన్నారు. తప్పుడు ప్రచారాలు ఎవరికైనా షేర్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఆవిధంగా ఎవరైనా తప్పుడు సమాచారం చేస్తే లోకల్ పోలీస్ వారికి వారి వివరాలు తెలి యచేయగలరని మరియు వాట్సాప్ స్టేటస్ లలో, డీపీలు ఎవరు కూడా పెట్టుకోవద్దు అని అన్నారు. అదేవిధంగా దేవరకొండ పట్టణంలో ఎక్కువ దొంగతనాలు జరుగుతున్నా యని ప్రజలు స్వంత జాగ్రత్తలు పాటించాలి మరియు ప్రజలు ఊరికి వెళ్ళిన సమయంలో పోలీస్ స్టేషన్లో మరియు విలేజ్ పోలీస్ ఆఫీసర్,వార్డు పోలీస్ ఆఫీసర్ లకు తెలియ జేయాలని అన్నారు.అదేవిధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని దొంగతనాలు జరగకుండా పోలీస్ వారికి సహక రించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ సిఐ నరసింహులు ఎస్సైలు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సర్వీసెస్ మహిళల హక్కులు చట్టాలపై, అవగాహన కార్యక్రమం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



గురువారం గీసుగొండ మండలం హార్జా తండా గ్రామం మరియు ప్రగతి మండల సమైక్య గీసుగొండ మీటింగ్ లో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సఖి సెంటర్ 181 జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారు పాల్గొని అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఇందులో భాగంగా చైల్డ్ హెల్ప్ లైన్ నుండి కేస్ వర్కర్ సుష్మ డిస్ట్రిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ నుండి శ్వేత ఔట్ రీచ్ వర్కర్,సఖి సెంటర్ కేస్ వర్కర్ తిరుమల, మాట్లాడడం జరిగింది.

చైల్డ్ హెల్ప్ లైన్ నుండి సుష్మ మాట్లాడుతూ 1098 సర్వీసెస్ 24/7 సర్వీస్ అందిస్తుంది అని చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ గురించి బాల్య వివాహాలు బాల కార్మికులు %జూశీఎంశీ% యాక్ట్ చైల్డ్ లేబర్ యాక్ట్ తప్పిపోయిన పిల్లలు మానవ అక్రమ రవాణా ప్రేమ వివాహాలు తల్లి తండ్రి వదిలిసిన పిల్లలు బిక్షాటన చేస్తున్న పిల్లలు, పిల్లల్ని రెస్క్యూ చేసే వారికీ ఎడ్యుకేషన్ అండ్ షెల్టర్ అందిస్తాం అని అవగాహనా ఇవ్వడం జరిగింది,శ్వేత గారు స్పాన్సర్ షిప్ అండ్ వీసీపీసీ ఫార్మషన్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మరియు డీసీపి యు సర్వీసెస్ గురించి మాట్లాడారు.

మహిళల శిశు, దివ్యాంగుల, మరియు వయోవృద్ధులశాఖ అధ్వర్యంలో పైన తెలిపిన విభాగాలు పనిచేస్తాయని ,మహిళలకు మరియు పిల్లలకు, వృద్ధులకు అందించే సేవలు వివరిస్తూ మహిళల, బాలికల రక్షణ మరియు భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని సఖి సెంటర్ కేస్ వర్కర్ తిరుమల మహిళలకు మహిళ హెల్ప్ లైన్ 181 తద్వారా బాధిత మహిళలకు పిల్లలకు కౌన్సిలింగ్ పోలీస్, సహాయము, న్యాయ సహాయము, వైద్య సహాయము, తాత్కాలిక వసతి వంటి సేవలను ఉచితంగా 24 గంటలు అందుబాటులో ఉంటూ అందిస్తామని మరియు అత్యవసర పరిస్థితుల్లో బయటకు రాలేని మహిళలు మహిళ హెల్ప్ లైన్ 181 కీ మరియు పిల్లలు 1098 కీ కాల్ చేసినట్లయితే రెస్క్యూ చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది.అలాగే వృద్ధులకి సమస్య ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 14567 కి కాల్ చేయాలని తెలిపారు.ఇలాంటివి ఏమైనా గ్రామాల్లో వారి పరిధిలో పనిచేస్తున్న క్రమంలో ఎవరైనా మహిళలు,పిల్లలు ఇబ్బందులకు గురైనట్లయితే మా దృష్టికి తీసుకురావాల్సిందిగా మండల సమైక్య మీటింగ్ సభ్యులకు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమం లో చైల్డ్ హెల్ప్ లైన్ కేసు వర్కర్ సుష్మ డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ నుండి ఔట్ రీచ్ వర్కర్ శ్వేత సఖి సెంటర్ కేసు వర్కర్ తిరుమల సెక్రటరీ శారదా %ూూావీ% సురేష్ కుమార్ గీతాంజలి %జజ% అశోక్ ట్రైనర్ మౌనిక పాల్గొన్నారు.

## 42వ డివిజన్లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ జమిలి ఎన్నికల పై సమీక్ష సమావేశం

వరంగల్ సిటీ నీలగిరి వార్త.




వరంగల్ నగరంలోని, రంగశాయిపేటలోగల 42 వ డివిజన్ లో వన్ నేషన్- వన్ ఎలెక్షన్ ( జమిలి ఎనికలు) పై ప్రభావ శీలా వ్యక్తులతో నాయకులు వన్ నేషన్ వన్ ఎలెక్షన్ జిల్లా కో కన్వీనర శేర్ల. అనిల్ కుమార్ గారి అధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం. హరిశంకర్ మాట్లాడుతూ "ఒక దేశం, ఒకే ఎన్నికలు" అనేది భారతదేశ ఎన్నికల వ్యవస్థలో ప్రతిపాదిత సంస్కరణ. లోక్‌సభ (జాతీయ పార్లమెంటు) అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలనేది ఆలోచన. అంటే దేశవ్యాప్తంగా అన్ని ఎన్నికలు ఏడాది పొడవునా జరగకుండా ఒకే సమయంలో జరుగుతాయి. తగ్గిన ఎన్నికల అలసట తో తక్కువ ఎన్నికలు పాలన రోజు వారీ జీవితంలో తక్కువ తరచుగా అంతరాయాలు ఉంటాయి. పెరిగిన సామర్థ్యం ఏకకాలంలోఎన్నికలు ఎన్నికల ప్రక్రియను క్రమబద్ధీకరించగలవు, ఖర్చులు రవాణా సవాళ్లను తగ్గించగలవు మెరుగైన పాలన: సమలేఖనం చేయడం ద్వారాఎన్నికల చక్రాలు, ప్రభుత్వాలు శాశ్వత ప్రచార విధానంలో కాకుండా పాలనపై ఎక్కువ దృష్టి పెట్టవచ్చు అని అన్నారు . దేశ స్వాతంత్ర్యం అనంతరం 3 పర్యాయాలు జమిలీ ఎన్నికలు జరిగినప్పటికీ.. ఇందిరా గాంధీ స్వార్థ రాజకీయాల వల్ల, ఆ పద్ధతికి స్వస్తి చెప్పాల్సి వచ్చింది. దీని వల్ల ప్రజాధనం ఎంతో వృధా అవుతుంది. దేశంలోనైనా - రాష్ట్రాలలోనైనా ఎన్నికలు అభివృద్ధికి ఆటంకంలా మారకూడదనే ఉద్దేశంతో దేశంలో మళ్ళీ జమిలీ ఎన్నికల పద్ధతికి త్వరలో బిల్లును కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది, ఈ బిల్లుకు అన్ని పార్టీలు రాజకీయాలకు అతీతంగా మద్దతు తెలపాలని కోరుకుంటున్నాను అని అన్నారు, దేశంలో ఒకేసారి ఎన్నికలు అనగా స్థానిక సంస్థల నుండి మొదలు కొని పార్లమెంట్ ఎన్నికల వరకు ఒకేసారి జరిగినట్లయితే ప్రజలకు చాలా ఆర్థిక బలం పెరుగుతుందని మరియు కాలం వృధా కాకుండా అభివృద్ధి వైపు దృష్టి పెట్టే అవకాశాలు ఉంటాయని, ఎప్పటికీ ఎన్నికలు జరిగినట్లయితే ఎలక్షన్ కోడ్ లతో అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సబ్యులు కర్నె రవీందర్,రిటైర్డ్ ఉద్యోగులు సంఘం రంగశాయిపేట %దీ% యూనిట్ అధ్యక్షులు పాకాల. చంద్రశేఖర్ రావు, రిటైర్డ్ ఉద్యోగులు సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ గోధుమల. కొమురయ్య విద్యావేత్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు త్వరగతిన పూర్తి చేయాలి



**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్..**

**ధాన్యం కొనుగోలు కేంద్రాల్లాలో ధాన్యం కొనుగోలు వెంటనే జరగాలని జిల్లాకలెక్టర్ అధికారులను ఆదేశించారు.**

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:
మునగాల:మండలపరిధిలోని పరిధిలోని గురువారం విజయ రాఘవాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతులు ధాన్యాన్ని తీసుకొని వచ్చిన వెంటనే ఆలస్యం చేయకుండా కాంట్రా వేసి మిల్లులకు తరలించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మండలంలోని బరాకత్ గూడెం, గణపవరం, గ్రామాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యం పూర్తి కావడంతో వాటిని మూసివేసినట్లు కలెక్టర్ తెలిపారు.అనంతరం రిజిస్టర్ లను పరిశీలించారు, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అన్ని కేంద్రాలలో టార్పాలిన్స్ అందుబాటులో ఉంచుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని సూచించారు. రవాణా చేయు సందర్భాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. డిమాండ్కు అనుకూలంగా లారీలు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.
ఈకార్యక్రమంలో తాసిల్దార్ ఆంజనేయులు, ఏపీఎం నగేష్, ఆర్ఐ రామారావు, ఏ ఈ ఓ భవాని, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**

వరంగల్ క్రైమ్ నీలగిరి వార్త.




వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎవరైన ప్రజలు ఇబ్బందులకు గురిచేస్తూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే వారిపై కఠిన చర్యలు వుంటాయని వరంగల్ పోలీస్ కమిషనర్ మందుబాబులను హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాలతో పాటు, మద్యం దుకాణాల ముందు మద్యం సేవిస్తూ అ ప్రాంతం నుండి వచ్చిపోయే ప్రజలతో పాటు చిన్న పిల్లలు మరింత ఇబ్బందులకు గురౌవున్నట్లుగా పోలీసులకు పలు ఫిర్యాదులు రావడంలో దీనిపై స్పందించిన వరంగల్ పోలీస్ కమిషనర్ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే మందుబాబులపై చర్యలు చేపట్టేందుకు సిద్దమయ్యారు. ఇందుకోసం వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పగలు,రాత్రి సమయాల్లో మద్యం దుకాణం పరిసరాలతో పాటు నిర్మానుష్య ప్రదేశాల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించడంతో పాటు నిర్మాణంలో వున్న భవనాలు, మనుషులు నివాసం లేని పురాతన భవనాల్లో తనిఖీలు నిర్వహించాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశాలు జారీ చేయడంతో నిన్నటి రోజు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూన్న నిన్న ఒక్కరోజే మొత్తం 221 మంది మందుబాబులపై సిటి పోలీస్ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేయడం జరిగింది. ఇందులో అత్యధికంగా లిజనగామ డివిజనల్ పరిధిలో 57 కేసులు నమోదు కాగా, హన్మకొండ డివిజన్ పరిధిలో 42 కేసులు,ఘన్‌పూర్40, కాజీపేట 24, వర్ధన్నపేట 24, నర్సంపేట 24, వరంగల్ 10 చొప్పున కేసులు నమోదు చేయడం చేయడం జరిగిందని. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన మందుబాబులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని. అలాగే మద్యం దుకాణాల పరిసరాల్లో ఎవరు కూడా బహిరంగంగా మద్యం సేవించకుండా మద్యం దుకాణా యజమానులు తగురీతిలో చర్యలు తీసుకోవాలని లేకుంటే మద్యం దుకాణాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని. ఇకపై ఎవరైన బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే డయల్ 100 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

## మావోయిస్టులు అమర్చిన ల్యాండ్ మైన్స్ పేలి మృతి చెందిన కానిస్టేబుల్స్ మృతదేహాలకుశ్రద్ధాంజలి

**మంత్రి ఎమ్మెల్యేలు, మేయర్, పోలీస్ ఉన్నతాధికారులు.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ ఛత్తీస్ ఘడ్ సరిహద్దు అటవీ ప్రాంతంలో మావోయిస్టులు అమర్చిన ల్యాండ్ మైన్స్ పేలి మృతి చెందిన గ్రేహౌండ్స్ కానిస్టేబుల్స్ శ్రీధర్ సందీప్, పవన్ కళ్యాణ్‌ల పార్థివ దేహాల పై హన్మకొండలోని పోలీస్ హెడ్ క్వార్టర్‌లో పుష్పగుచ్చాలు ఉంచి నివాళులు అర్పించిన రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి దనసరి అనసూయ ( సీతక్క)... ఈ సందర్భంగా నివాళులు అర్పించిన వారిలో నగర మేయర్ గుండు సుధారాణి వరంగల్ (పశ్చిమ) శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి వర్ధన్న పేట శాసన సభ్యులు కే ఆర్ నాగరాజు డి జీ పి జితేందర్ గ్రేహౌండ్ ఐ జీ స్టీఫెన్ రవీంద్ర నగర పోలీస్ కమిషనర్ మన్ ప్రీత్ సింగ్ తదితరులు ఉన్నారు.

## ఉగ్రవాద వ్యతిరేక ర్యాలీలో పాల్గొన్న ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి

రాష్ట్ర సచివాలయం నుంచి ఇందిరా గాంధీ విగ్రహం వరకు ఉగ్రవాద వ్యతిరేక పోరాటాలకు సంఘీభావ ప్రకటన ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డితో %ం% క్యాబినెట్ మంత్రులతో, కాంగ్రెస్ నాయకులు కలిసి పాల్గొన్న ఎల్లారెడ్డి నియోజకవర్గం శాసనసభ్యులు మదన్ మోహన్.

## పేకాట ఆడుతూ పట్టుపడ్డ కాలనీవాసులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణం జయశంకర్ కాలనీ నందు కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారం మీద, ఎస్ఐ శ్రీరామ్ మరియు సిబ్బంది వెళ్లి రైడ్ చేసి పట్టుకోగా, 6 మంది వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబడినారు. వీరి వద్ద నుండి పేక ముక్కలు, 6200 నగదు, నాలుగు మోటార్ సైకిళ్లను, నాలుగు సెల్ ఫోన్ లను స్వాధీన పరుచుకుని, ఆరుగురు వ్యక్తులైన బాదల్ సింగ్, విష్ణు సింగ్, మంజిత్ సింగ్, చందన్ సింగ్, అర్జున్ సింగ్, సమ్మయ్య అనే వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

## కంప్యూటర్ ఆపరేటర్లు పనితీరు మెరుగుపర్చుకోవాలి

**నగర మేయర్ గుండు సుధారాణి.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కంప్యూటర్ ఆపరేటర్లు తమ పనితీరును మెరుగు పరుచుకోవాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ఆదేశించారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్లతో నిర్వహించిన సమావేశంలో వారి పనితీరు, ఏమైనా సమస్యలు తదితర అంశాలపై మేయర్ సమీక్షించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బల్దియాలోని అన్ని సెక్షన్లలో విధులు నిర్వర్తిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు ఎప్పటికపుడు కొత్త సాఫ్ట్వేర్, సాంకేతికతను అందిపుచ్చుకుని, దానికనుగుణంగా పనితనంలో ప్రతిభ కనబరచాలన్నారు. కంప్యూటర్ ఆపరేటర్కు ఏ సెక్షన్ కేటాయించిన ఆ సెక్షన్ విధులు అంకిత భావంతో నిర్వర్తించేలా సిద్ధంగా ఉండాలని మేయర్ సూచించారు. ఈ సమావేశంలో ఐటీ మేనేజర్ రమేష్, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.